# ఫెంగ్ షుయి



## క్రూర మృగాల ఫొటోలు వద్దు

కొందరి ఇళ్లలో క్రూరమృగాలైన సింహం, పులి లాంటి జంతువుల ఫొటోలు, పెయింటింగ్‌లు వుంటాయి. మరి కొందరి ఇళ్లలో అయితే లేడిని వేటాడే మృగం ఫొటోలు ఉంటాయి. ఇలాంటి ఫొటోలు ఇళ్లలో ఉండకూడదు. వీటి వలన ఇంట్లోని మనుషుల్లో ఊడా హింసాప్రవృత్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యుల్లో సఖ్యత లోపిస్తుంది. గొడవలు తలెత్తుతాయి.

కేవలం క్రూరమృగాలవే కాదు, యుద్ధాల ఫొటోలు కూడా ఇళ్లలో ఉండకూడదు. యివి కూడా కుటుంబ సభ్యుల



ఆలోచనా తీరుపైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కొందరి యిళ్లలో కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతను బోధించే ఫొటో ఉంటుంది. దీనిని కూడా ఇళ్లలో ఉంచుకోరాదు. అది యుద్ధక్షేత్రం కదా! అర్జునుడు వైరాగ్యంతో ఉన్నాడు. ఇలాంటి ఫొటో ఇంట్లో ఉండటం వలన కుటుంబ సభ్యుల్లో వైరాగ్యం తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా బాధ్యతలు మోసే కుటుంబ పెద్దలు వైరాగ్యానికి లోనయితే ఆ కుటుంబం పరిస్థితి ఏమిటి? మరో విషయం, అర్జునుడు కృష్ణుడి బోధనలతో యుద్ధానికి సన్నద్ధుడయ్యాడనుకోండి, ఆ మనస్తత్వం కూడా ప్రమాదమే! దీనివలన తరచూ గొడవలకు తెచ్చుకుందాం, ఎవరితోనయినా పోట్లాట పెట్టుకుందాం అనే ధోరణితో ఉంటారు. అంటే కయ్యానికి కాలుదువ్వడమన్న మాట! అందువలన ఇంట్లో అర్జునుడికి కృష్ణుడు గీతను బోధించే ఫొటోను ఎట్టి పరిస్థితులలోను ఉంచుకోరాదు. ఒక వేళ ఆ ఫొటోను ఇంట్లో తప్పనిసరిగా ఉంచుకోవాల్సి వస్తే, నైరుతి మూల మాత్రం ఏర్పాటు చేసుకోకండి. ❑

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం!

# 'సరసి' కత

వైశంపాయనుడు భార్య సుబ్బాయమ్మతో కలిసి ఓ పెళ్లికి వెళ్లి వస్తూ వస్తూ దార్లో ఎప్పట్నించో వెళ్లాలనుకుంటున్న తన చిన్ననాటి స్నేహితురాలు చూడామణి ఇంటికి వెళ్లాడు. చీకటి పడుతున్న వేళ వచ్చిన భార్యభర్తలని సాదరంగా ఆహ్వానించి, వీధి గదిలో కూర్చోబెట్టింది చూడామణి. దోమలొస్తాయంటూ వీధి తలుపు గడియ పెట్టి, గోడకి ఉన్న పెయింటింగ్స్ తనే వేశానని చెప్పి, "చూస్తూ ఉండండి టీ పట్టుకొస్తా" అంటూ లోపలికెళ్లింది. ఆమెతో బాటే సుబ్బాయమ్మగారు కూడా వెళ్లింది మూడు గదుల అవతల దూరంగా ఉన్న వంటింట్లోకి

కొద్దిసేపయ్యాక కాలింగ్ బెల్ మోగింది. వీధి గదిలో వొంటరిగా కూర్చున్న వైశంపాయనుడు తలుపు తీద్దామా వద్దా అని తటపటాయించి, నాలుగు సార్లు బెల్ మోగేసరికి లేచి తలుపు తియ్యబోయాడు. అదే సమయానికి బెల్ విని చూడామణి కూడా లోపల్నించి పరుగెట్టుకొచ్చి తలుపు తీసింది. ఇద్దరూ కలిసి తలుపు తీసినట్టయింది.




## మరపురాని రోజు

"రండి, అదేవిటి అంత సడన్‌గా వచ్చేశారు?" అంది చూడామణి తలుపు తీసి, అతడు చూడామణి భర్త గజకర్ణుడు! అతడు లోపలికి రాకుండా అక్కడే నిలబడిపోయాడు ఇద్దరి వంకా అనుమానంగా చూస్తూ. తను లేని వేళ తన ఇంట్లో ఓ పరాయి వ్యక్తి! అతనితో నైటీలో తన పెళ్లాం! నాలుగు సార్లు బెల్ కొట్టేక గాని తలుపు తియ్యలేదంటే గడియ వేసుకొని వీళ్లేం చేస్తున్నట్టూ లోపల? గజకర్ణుడు ఏదో ఊహించుకొని కుతకుతలాడిపోయాడు. చూడామణి వైశంపాయనుడిని పరిచయం చేసింది గానీ ఆవేశంలో ఉన్న అతగాడికది చెవికెక్కలేదు. ముందు అతిథిని గౌరవించాలి కాబట్టి, అతడి పని పట్టి, తర్వాత పెళ్లాం సంగతి తేల్చాలనుకున్నాడు గజకర్ణుడు పిడికిలి బిగించి. అంతలో సుబ్బాయమ్మగారొచ్చింది లోపలనుంచి. ఆమెను కూడా భర్తకి పరిచయం చేసింది చూడామణి. దాంతో గజకర్ణుడి ఆవేశం తగ్గి మామూలు మనిషయ్యాడు. సుబ్బాయమ్మగారు రావడం క్షణం ఆలస్యం అయివుంటే, వైశంపాయనుడు పప్పు, చూడామణి పచ్చడీ అయ్యేవారు!

"ఈ వేళ మరుపురాని రోజండీ!" అన్నాడు వైశంపాయనుడు వాళ్లని కలిసేమన్న అర్థంలో. "అయి ఉండేది!" అనుకున్నాడు గజకర్ణుడు వేరే అర్థంలో! ★